

అల్లాపూర్‌లోని రాజీవ్‌గాంధీనగర్ ఆర్‌యూబీ వద్ద నిలిచిన వాహనాలు

ఆర్‌యూబీ వద్ద నిత్యం ట్రాఫిక్‌జామ్

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, సఫ్దర్ నగర్, యూసూఫ్‌నగర్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఏకైక మార్గం పండిత నెహ్రూ నగర్‌లోని రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ). ఈ బ్రిడ్జికి ఇరువైపులా బస్తీలు విస్తరించడంతో వాహనాల రాకపోకల సంఖ్య పలు రెట్లు ఎక్కువ అయ్యాయి. దశాబ్దకాలం క్రితం పదడుగుల వెడల్పుతో నిర్మించిన ఈ అండర్‌పాస్‌లో రైల్వే ట్రాక్‌కు ఒకవైపు నుంచి మరోవైపునకు వెళ్లాలంటే ఆఫీసు సమయాల్లో ట్రాఫిక్‌జాం అవుతోంది. మధ్య భాగంలో ఉన్న పెద్ద మ్యాన్‌హోల్‌లో మట్టి పేరుకుపోయి, నెలలో రెండు, మూడు సార్లు నీళ్ల మల్లుకుంటున్నాయి. ఈ సమయాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గాయత్రినగర్- యూసూఫ్‌నగర్ మధ్య మరో అండర్ పాస్ నిర్మించనున్నట్లు ప్రతిపాదనలు, ప్రజాప్రతినిధుల హామీలు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చడంలేదు. ఇప్పుడు ఆయా బస్తీల వారికి డివిజన్‌లోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ఈ అండర్‌పాస్ ఒక్కటే గతి.

ఈ ప్రాంతం నుంచి హైటెక్‌సిటీకి చాలా మంది ప్రైవేట్ ఉద్యోగులు, ఖైతలాపూర్ వైపు నుంచి బోరబండకు వాహనదారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ ఒక్క అండర్‌పాస్‌లో నిత్యం ట్రాఫిక్‌జాం అవుతుండడంతో సమయానికి ఆఫీసులకు వెళ్లలేక పోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని లేదా ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరుతున్నారు.



రాందేవ్‌రావు హాస్పిటల్‌లో విద్యార్థినులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

విద్యార్థినులకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్లు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 19 (ఆంధ్రజ్యోతి): సర్వైకల్ కేన్సర్‌కు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాందేవ్‌రావు హాస్పిటల్ హానరరీ కార్యదర్శులు జె.మీరారావు, అపర్ణరావు అన్నారు. కూకట్‌పల్లి రాందేవ్‌రావు హాస్పిటల్‌లో శనివారం జగద్గిరిగుట్ట రిక్షాపుల్లర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై సమాజంలో కేన్సర్ మహమ్మారిని పారదోలేందుకు స్వచ్ఛంద సంస్థలు తమవంతు సహకారం అందిస్తూ ముందుకు సాగాలన్నారు. నేషన్స్ బెనిఫిట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఎస్‌ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ఈ కార్యక్రమం నిర్వహించినట్లు హాస్పిటల్ సీఈవో డా.యోబు తెలిపారు.

సర్వైకల్ కేన్సర్ బారినపడకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ వాక్సిన్లు వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేషనన్స్ బెనిఫిట్స్ హెచ్‌ఆర్ వైస్‌ప్రెసిడెంట్ పత్తికొండ విజయశ్రీ, డా.కె.ఛాయాదేవి, డా.భవాని దివ్య, లక్ష్మీ కమలాకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యనమస్కారాల గురించి వివరిస్తున్న శ్రీనివాస్

నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగం చేసుకోవాలని మానవతా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కూకట్‌పల్లి జేఎన్‌టీయూగ్రౌండ్‌లో విశ్వమానవతా సంస్థ ఆధ్వర్యంలో శనివారం యోగా, సూర్యనమస్కారాల గురించి శిక్షణ ఇచ్చారు. విద్య, ఉద్యోగం, చేసేవారు ఎవరైనా సరే ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ యోగా చేయాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరంలో రక్తం ఇచ్చిన వారిని అభినందించారు. రక్తదానం చేస్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడొచ్చన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

బాలానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ డివిజన్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుంటానని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలోని రాజీవ్‌గాంధీనగర్ నివాసి మహ్మద్ ఖలీమ్‌కు మంజూరైన రూ.60వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఖలీం సతీమణికి తన కార్యాలయంలో శనివారం కార్పొరేటర్ అందజేశారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

కూకట్‌పల్లిలో ఉత్సాహంగా 3కే రన్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వాకింగ్ లేదా రన్నింగ్ చేయడం అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు నేటి స్త్రీ సంస్థ ఆధ్వర్యంలో 3కే రన్‌ను కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ వద్ద శనివారం ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు, మహిళల కోసం హైదరాబాద్‌లో మొట్టమొదట కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే పార్కులను అందుబాటులోకి తెచ్చానన్నారు. అప్పటి మంత్రి కేటీఆర్ సహకారంతో పార్కుల్లో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసి మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు తమవంతు కృషిచేశానన్నారు.



3కే రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

5 నెలల వేతనాన్ని వెంటనే ఇప్పించాలి

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌కు వినతి

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న బస్తీ దవాఖానా సపోర్టింగ్ సిబ్బంది(బస్తీ దవాఖానా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్) సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను కోరారు. ఈ మేరకు ఆయన నివాసంలో శనివారం కలిసి వినతి పత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుమన్, జనరల్ సెక్రెటరీ అంజద్ ఆలీఖాన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాకు చెందిన సుమారు 130 మంది సిబ్బంది కోదండరామ్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఏజెన్సీల ద్వారా తమకు ఇస్తున్న వేతనాలు గత 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీపావళి బోనస్ ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించాలని వారు ఆయనను కోరారు. అసోసియేషన్ కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య, సపోర్టింగ్ స్టాఫ్ శాంతమ్మ, స్వప్న, విజయ్, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్‌కు వినతి పత్రం అందజేస్తున్న బస్తీదవాఖానా సహాయక సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు



వైజంక్షన్ వద్ద ధర్నా చేస్తున్న విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నేతలు

ముత్యాలమ్మ విగ్రహ విధ్వంసకులపై చర్యలు తీసుకోవాలి

బాలానగర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ కుమ్మరిగూడలోని ముత్యాలమ్మ ఆలయంలో దేవతా విగ్రహం ధ్వంసంపై విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నేతలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్ నేతల ఆధ్వర్యంలో శనివారం వైజంక్షన్ వద్ద ప్లకార్డులతో నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కార్తీకమాస పూజల ఏర్పాట్లపై సమావేశం

ఫతేనగర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్ డివిజన్ భరత్‌నగర్‌కాలనీ శ్రీహరిహరక్షేత్ర దేవస్థాన పాలకమండలి సభ్యులు శనివారం ఆలయంలో ఎండోమెంట్ అధికారిణి(ఈవో) విజయభారతి సమక్షంలో సమావేశమయ్యారు. పాలకమండలి చైర్మన్ పట్లోళ్ల నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్తీకమాసంలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు, వసతులు, ఆలయ అభివృద్ధిపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకుడు సూర్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు మూర్తి, సంతోష్, లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.



భరత్‌నగర్ హరిహర క్షేత్రంలో సభ్యులతో చర్చిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ నాగిరెడ్డి

నేత్రపర్వంగా విశిష్ట నృత్యార్పణం

రాయదుర్గం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రవాస నర్తకి విశిష్ట డింగరి సమర్పించిన భరతనాట్య నృత్యార్పణం నేత్రపర్వంగా సాగింది. శనివారం గచ్చిబౌలిలోని శాంతిసరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో అమెరికా నుంచి వచ్చిన హైదరాబాద్‌కు చెందిన విశిష్ట డింగరి భరత నాట్య సోలోప్రదర్శన నిర్వహించింది. ఈ కార్యక్రమానికి త్రిదండి చినజీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నృత్యప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉద్యోగం చేస్తూ సంప్రదాయాన్ని మరచిపోకుండా భారతీయ నాట్య జ్ఞాన సంపదను పరిరక్షిస్తూ ప్రత్యేక నాట్య సేవ చేయడం గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు. ముంబైకి చెందిన ప్రముఖ నాట్య గురువు డాక్టర్ జయశ్రీ రాజగోపాలన్ శిష్యురాలు విశిష్ట సంప్రదాయ నృత్యాంజలితో తన ప్రదర్శన ప్రారంభించింది. ప్రధాన వర్ణం అంశంలో కరహప్రియ రాగంలో తెన్నాడ నరసింహాచారి రూపొందించిన రామాయణ ఘట్టాలను ప్రదర్శించిన తీరు నాట్యంలో తనకున్న ప్రత్యేక ఆశక్తి చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. హేమావతి రాగంలో లీలాగోపాలన్ సర్వపరిచిన జతి స్వరం, పురందరదాసు, కీర్తన దేవరనామ, చివరిగా అమృత వర్షిణి రాగం సందడిగా సాగింది. నట్టువాంగం నాట్య గురు జయశ్రీ రాజగోపాలన్, వైష్ణవి ఆనంద్, ఐశ్వరయియ్య హరీష్ గాత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మృదండం ఆదిత్య రాజగోపాలన్, వయోలిన్ అనంతరామన్, వేణువుతో కుమార్‌కృష్ణన్ వాద్య సహకారం అందించి రక్తికట్టించారు.



ప్రదర్శనను తిలకిస్తున్న చినజీయర్‌స్వామి



నాట్యం చేస్తున్న విశిష్ట డింగరి

టీఆర్‌ఎస్‌ఎంఏ జనరల్ సెక్రటరీగా అనిల్‌కుమార్

చందానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (టీఆర్‌ఎస్‌ఎంఏ) జనరల్ సెక్రటరీగా చందానగర్ హుడా కాలనీకి చెందిన విద్యావాణి హైస్కూల్ కరస్పాండెంట్ కె.అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. అసోసియేషన్ సభ్యుల సమావేశం విద్యావాణి హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం అనిల్‌కుమార్‌ను రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు అందరినీ కలుపుకుని వెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, శేరిలింగంపల్లి మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మండల సెక్రటరీ శ్రీనివాస్, శంకర్, కోశాధికారి రెహమాన్, సలహాదారులు భీష్మాచారితోపాటు పలువురు ఉన్నారు.



అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి.

టమాట	రూ.41	ఉల్లిగడ్డ	రూ.50
వంకాయ	రూ.35	మామిడికాయ	రూ.15-20
బెండకాయ	రూ.50	అరటికాయ	రూ.8-9
పచ్చిమిర్చి	రూ.45	చామగడ్డ	రూ.45
బజ్జీ మిర్చి	రూ.75	ముల్లంగి	రూ.4-5
కాకరకాయ	రూ.35	చిలగడదుంప	రూ.35
బీరకాయ	రూ.45	గుమ్మడికాయ	రూ.30
క్యాబేజీ	రూ.26	నిమ్మకాయలు	రూ.50-60
బీన్స్	రూ.105	మునగకాయలు	రూ.8-10
క్యారెట్	రూ.40	బొప్పాయి	రూ.40
గోబిపువ్వు	రూ.23	పుట్టగొడుగులు	రూ.40
దొండకాయ	రూ.28	ఎండుమిర్చి	రూ.220
చిక్కుడుకాయ	రూ.65	అల్లం	రూ.160
గోరుచిక్కుడు	రూ.35	వెల్లుల్లి	రూ.380
బీట్‌రూట్	రూ.31	చింతపండు	రూ.140
క్యాప్సికం	రూ.75	పండుమిర్చి	రూ.80
ఆలుగడ్డ	రూ.37	ఉసిరి	రూ.45
కీర	రూ.25	కరివేపాకు	రూ.70
దోసకాయ	రూ.35	పర్వల్	రూ.45
సొరకాయ	రూ.25	పల్లికాయ	రూ.65
పొట్లకాయ	రూ.23	లోబా	రూ.35
కంద	రూ.60	ఆ కాకరకాయ	రూ.80
ఉల్లిపొరక	రూ.45		

ఈ ధరలు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

బాలానగర్‌లో ఉచితంగా భగవద్గీత తరగతులు

బాలానగర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ధర్మశాస్త్ర సేవా సమితి భాగ్యనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత భగవద్గీత తరగతులను నిర్వహిస్తున్నట్లు సేవాసమితి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అంబికాకాలనీ, హనుమాన్ టెంపుల్ వద్ద ఈ తరగతులు ఉంటాయని వారు తెలియజేశారు. వివరాల కోసం 9542853999, 9059663440 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని వారు సూచించారు.



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో ఉద్యోగులకు చిరుకానుకలు అందజేస్తున్న డిపో డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్

కూకట్‌పల్లి ఆర్టీసీ దసరా ఆదాయం రూ.16 లక్షలు

ఫతేనగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ కూకట్‌పల్లి డిపో ఉద్యోగులకు ఇచ్చిన టార్గెట్‌ను వారు అధికమించారు. డిపోకు రూ.14.13 లక్షల టార్గెట్‌ను ఇవ్వగా రూ.16.10 లక్షలు సాధించారు. దీనిపై డిపో డీఎం డి.హరి హర్షం వ్యక్తంచేశారు. డిపోకు వచ్చిన రూ.1.37 లక్షలలాభాన్ని డిపో ఉద్యోగులందరికీ చిరుకానుకగా పంచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, డిపోట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సావిత్రి డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.



సీఐ నర్సింహ్మారాజుకు పూలబొకే ఇస్తున్న బాలానగర్ సీనియర్ నాయకుడు నోముల సుదీప్ పటేల్

సీఐని కలిసిన సీనియర్ నేత

బాలానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ్మారాజును బాలానగర్ సీనియర్ నాయకులు నోముల సుదీప్‌పటేల్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐకి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

విద్యుత్ కోతలతో కష్టాలు

అల్లాపూర్ 19, అక్టోబరు (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లో పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా సరిగ్గా జరగటంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. మొదట మాన్సూన్ అని కొమ్మలు నరికేస్తామని తెలిపిన విద్యుత్‌శాఖ, ఆ తర్వాత భారీవర్షాల కారణంగా గంటలకొద్దీ కోతలు విధించిందన్నారు. ఆ తరువాత కూడా వినాయక చవితి అని, దుర్గమ్మవారి మండపాలని ఎప్పటికప్పుడు విద్యుత్ కోతలు విధిస్తూనే ఉందన్నారు. ఫ్యూజ్ ఆఫ్ కాల్ కార్యాలయంలో సరిగా స్పందన లభించడం లేదని విద్యార్థులు చదువుకునే వేళల్లో కూడా విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం దాదాపు 2 గంటల పాటు విద్యుత్ లేదని, ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలని అధికారులను కోరుతున్నారు.

ఎంబీఏ చదువుతూనే ఫిట్‌నెస్ ట్రైనర్‌గా..

బాలానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అతడు ఏ జిమ్‌లోనూ కోచింగ్ తీసుకోలేదు. తన తండ్రి పనిచేసే రైల్వేలో లాలాగూడలో కొంతమంది ఉద్యోగుల వద్ద ఫిట్‌నెస్ పాఠాలు నేర్చుకున్నాడు. ఓ వైపు ఎంబీఏ చదువుతూనే నేర్చుకున్న పాఠాలకు పదును పెడుతూ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ ఫిట్‌నెస్ ట్రైనర్‌గా ఎదిగాడు. కొవిడ్ లాక్‌డౌన్‌లో ఖాళీగా ఉండలేక అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఫిల్మ్ యాక్టింగ్‌లో శిక్షణ పొంది సినీ రంగంలో ఒక్కో మెట్టు ఎక్కుతున్నాడు. అతడే జాన్సన్ అలియాస్ జిమ్ బాయ్ జాన్సన్.

బాలానగర్‌లో ద జిమ్ బాయ్ జాన్సన్ (తన పేరు మీదనే) పేరుతో జిమ్‌ను ప్రారంభించి సినీ ఇండస్ట్రీలో సెలబ్రిటీలు, మోడల్స్, ఫిల్మ్ యాక్టర్స్ పొలిటీషియన్స్‌కు ఫిట్‌నెస్ ట్రైనర్‌గా ఉన్నాడు. ఓ వైపు కుటుంబ బాధ్యతను నిర్వర్తిస్తూనే సినిమాల్లో అవకాశాల కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో జూనియర్ ఎన్టీఆర్ హీరోగా తెరకెక్కిన దేవర చిత్రంలో నటించాడు. సినిమాలో ఎన్టీఆర్‌తో కనిపించాలనే తన కోరికను నెరవేర్చుకున్నాడు. నిజ జీవితంలో ఎంతో సాదా సీదాగా కనిపించే జాన్సన్ దేవర సినిమాలో నటించాడని గుర్తుపట్టిన వారంతా ఆయనను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.



దేవర సినిమాలో ఎన్టీఆర్‌తో జాన్సన్

సినిమాలు

దేవర, ఘనీ, శాకినీ, ఢాకినీ, తెలంగాణ దేవుడు, పుష్ప, సత్తిగాడి రెండెకరాలు, మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు), వాట్‌ద ఫిష్(ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంది), వెబ్ సీరీస్‌లలో కొన్ని పాత్రల్లో నటించాడు.

నటుడిగా గుర్తింపు తెచ్చుకోవాలని..

జీవితం చాలా చిన్నది, కాలం వేగమైనది, రీ ప్లే చేసుకోవడానికి, రివైండ్ చేసుకోడానికి అవకాశం ఉండదు. అందుకే ప్రతీక్షణాన్ని ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకోవాలన్నదే నా తపన. మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి కష్టాలతో సహవాసం చేసి ఎంతో నేర్చుకున్నాను. జీవితంలో పోరాడి సక్సెస్ అయిన వారి జాబితాలో ఉండాలనేది నా లక్ష్యం. సినీరంగంలో వచ్చిన అవకాశాలతో ప్రతిభను రుజువు చేసుకొని సినీ నటుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నది నా ఆకాంక్ష.

- డీఎం జాన్సన్, ఇంటరేషనల్ సర్టిఫైడ్ ఫిట్‌నెస్ ట్రైనర్, బాలానగర్

సినిమాల్లోనూ నటిస్తున్న జిమ్ బాయ్ జాన్సన్



2.89 కేజీల గంజాయి పట్టివేత

● ఐదుగురి అరెస్టు.. పరారీలో మరో నలుగురు

హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 19 (ఆంధ్రజ్యోతి): ధూల్‌పేట్‌లో రెండు కేసుల్లో 2.89 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎస్‌టీఎఫ్ టీం లీడర్ నంద్యాల అంజిరెడ్డి తెలిపారు. ధూల్‌పేట్ బదబంగల్ ప్రాంతంలో గంజాయి అమ్మకాలు సాగిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ టీమ్ సభ్యులు దాడులు నిర్వహించి 1.450 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో పింటసింగ్, రచన బాయి, సంజనబాయిలను అరెస్టు చేయగా, విజయబాయి పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరో కేసులో ధూల్‌పేట్‌లోని ఓ గృహంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ టీమ్ దాడి నిర్వహించగా 1.449 కేజీల గంజాయి లభించింది. ఈ కేసులో కమలాబాయి, దివ్యసింగ్‌ను అరెస్టు చేయగా, దుర్గాదేవి, నేహాబాయి, సంగీత సాహులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. గంజాయిని పట్టుకున్న టీంలో ధూల్‌పేట్ ఎక్సైజ్ స్టేషన్ సీఐలు మధుబాబు, భాస్కర్‌గౌడ్, ఎస్సైలు మధు, విష్ణుగౌడ్, ఉమామహేశ్వర్, హెడ్‌కానిస్టేబుళ్లు భాస్కర్‌రెడ్డి, సుధీర్, అజీమ్, కానిస్టేబుళ్లు రాకేష్, మహేష్, ప్రభు, రాహుల్, ఖాదర్ ఉన్నారు.

టీజీవోస్ జిల్లా అధ్యక్షుడిగా ఎంబీ కృష్ణాయాదవ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్(టీజీవోస్) జిల్లా అధ్యక్షుడిగా ఎంబీ కృష్ణాయాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నాంపల్లిలోని టీజీవో భవనంలో శనివారం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. కాగా, సంఘం సహ అధ్యక్షుడిగా ఆశన్న, కార్యదర్శిగా మహ్మద్ అబ్దుల్‌ఖాదర్, ఉపాధ్యక్షులుగా సురేందర్, రాజేందర్, మంజులారెడ్డి, సహాయ కార్యదర్శులుగా మహ్మద్ గౌస్, శ్రీరామ్, సునీతాజోషి, కోశాధికారిగా ఎంపీ రమణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా పూనం, ప్రచార కార్యదర్శిగా రవీందర్ ఎన్నికయ్యారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేస్తూ హక్కుల కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు గ్రహణం

● ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని ఖాజాగూడ ఇండోర్ స్టేడియం


ఖాజాగూడలో జీహెచ్‌ఎంసీ నిర్మించిన ఇండోర్ స్టేడియం

రాయదుర్గం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఖాజాగూడలో జీహెచ్ఎంసీ కోట్ల రూపాయాల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన స్టేడియం నేడు నిరుపయోగంగా మారింది. ఇండోర్ స్టేడియం పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్రీడాకారుల కల కలగానే మిగిలి పోయింది. ఐదు సంవత్సరాల క్రితం స్టేడియం పనులు పూర్తి కావడంతో అప్పట్లో జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం అధికారులు సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. కొత్త ఫర్నిచర్‌తో పాటు క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేశారు. అంతలోనే ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడంతో స్టేడియం ప్రారంభించకుండా వదిలేశారు.

స్టేడియంలో సౌకర్యాలు

10.3 మీటర్ల ఎత్తు, 24 మీటర్ల వెడల్పు, 34 మీటర్ల పొడవు కొలతలతో ఇండోర్ స్టేడియం నిర్మించారు. ఇందులో 4 షెటిల్ కోర్టులు, జిమ్, మీడియా రూమ్, కంట్రోలర్ గది, కోచ్ గదులను నిర్మించారు. రూ.3.80 కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం పనులను పూర్తి చేశారు. ఇండోర్ స్టేడియం పనులు పూర్తయ్యాక మిగతా స్థలంలో స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియాలను నిర్మించే యోచనలో ఉన్నట్లు అప్పట్లో అధికారులు తెలిపారు. మిగత పనులకు టెండర్లు పిలవక పోవడంతో పనులు నిలిచి పోయాయి. 2018లో అప్పటి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధికారులను సమన్వయం చేసి త్వరగా పనులు జరిగేలా చర్యలు తీసుకోవడంతో స్పందించిన అధికారులు మిగతా పనులను పూర్తి చేయటానికి మరో రూ.90 లక్షలు నిధులను విడుదల చేశారు.

● జీహెచ్ఎంసీ రోడ్ల విభాగం అధికారులు స్టేడియం స్థలం రోడ్డు విస్తరణలోకి వస్తుందంటు నిర్మించిన ప్రహరీ, గ్రిల్, సీసీ రోడ్డు, లాన్‌స్కేపింగ్‌లను తొలగించారు. దీంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. ఐదు సంవత్సరాలుగా ఖాజాగూడ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫర్నిచర్ ఉపయోగించక పోవడంతో పనికి రాకుండా పోయింది. ఎంతో కర్చుతో నిర్మించిన షటిల్ కోర్టులు పనికి రాకుండా పోయాయి. అధికారులు ఇప్పటికైనా స్టేడియం అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు, క్రీడాకారులకు కోరుతున్నారు.

శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని వినతి

● కొలన్ హన్మంత్‌రెడ్డి


కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసిన క్రిస్టియన్ సభ్యులు

నిజాంపేట్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని, బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్ క్రిస్టియన్ సన్మాశసన శ్మశానవాటికకు స్థలాన్ని కేటాయించాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి రాజీవ్‌గాంధీనగర్‌లోని సర్వే నెంబరు 186లో స్థలాన్ని కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ జాశ్వ, చారి, జేమ్స్, యెహోషువా, శామ్యూల్, జగదీకకుమార్, జోష్వ, ఆనంద్, రమేష్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటా

● కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ


మహిళలతో మాట్లాడుతున్న శంభీపూర్ కృష్ణ

దుండిగల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ముందుంటానని కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలంటూ శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి, సమస్యలను పరిష్కరించాలని సూచించారు.

విద్యార్థినులకు ఉచితంగా వ్యాక్సిన్లు


రాందేవ్‌రావు ఆస్పత్రిలో విద్యార్థినులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్ర జ్యోతి): సర్వైకల్ క్యాన్సర్‌కు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాందేవ్‌రావు హాస్పిటల్ హానరరీ కార్యదర్శులు జె.మీరారావు, అపర్ణరావు అన్నారు. కూకట్‌పల్లి రాందేవ్‌రావు ఆస్పత్రిలో శనివారం జగద్గిరిగుట్ట రిక్షాపుల్లర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్లు వేశారు. నేషన్స్ బెనిఫిట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆస్పత్రి సీఈవో డా.యోబు తెలిపారు. సర్వైకల్ క్యాన్సర్ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ వాక్సిన్లు వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నేషన్స్ బెనిఫిట్స్ హెచ్ఆర్ వైస్‌ప్రెసిడెంట్ పత్తికొండ విజయశ్రీ, డా.కె.ఛాయాదేవి, డా.భవాని దివ్య, లక్ష్మీ కమలాకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన పూర్తిచేసి ఎస్సీలకు న్యాయం చేయాలి

● ఏసురత్నం


సమావేశంలో మాట్లాడుతున్న ఏసురత్నం

జీడిమెట్ల,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): అరవైరోజుల్లో కుల గణన పూర్తిచేసి, ఎస్సీలకు రావాల్సిన బడ్జెట్‌ను కేటాయించాలని దళిత కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కే.ఏసురత్నం డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు కత్తుల దుర్గయ్య కార్యదర్శి కొమ్ము వెంకటేష్‌ల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసురత్నం మాట్లాడుతూ ప్రభుత్వం కుల గణన గురించి జీవో జారీ చేసిన ప్రకారం కులాల లెక్కలు తేల్చాలన్నారు. దీనివల్ల ఎస్సీలకు రావాల్సిన బడ్జెట్ కేటాయించడానికి సానుకూలంగా ఉంటుందన్నారు. అదేవిధంగా రాజకీయ రిజర్వేషన్‌లు జరగాలని, రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో సరైన వాటా కేటాయించాలని కోరారు. సబ్‌ప్లాన్ నిధులు వెంటనే నిరుద్యోగులకు కేటాయించాలని, పరిశ్రమల ఏర్పాటుకు భూమి కేటాయించి ప్రాజెక్టు ప్రకారం నిధులు కేటాయించి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. డీఎస్సీ పోస్టులలో ఎస్సీ, ఎస్టీ, అన్ని కులాల అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.రాములు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి వి.హరినాధరావు, ఎస్సీసెల్ అధ్యక్షుడు సిహెచ్.దాసు, తొండ వెంకట్, ఇమామ్, సోమనాథ్ పాల్గొన్నారు.

ఇరుకు గదుల్లోనే ప్లే స్కూల్స్ తరగతుల నిర్వహణ

● వేలల్లో ఫీజులు
● కనీస సౌకర్యాలు కరువు


నివాసంలోనే ప్లే స్కూల్

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్‌లో ఒకప్పుడు ఒకటి రెండు ప్లేస్కూల్స్ కనిపించేవి. ఆర్థిక స్థోమత ఉన్నవారు మాత్రమే వాటిలో తమ పిల్లలను చేర్పించేవారు. కానీ కాలక్రమేణా సామాన్యులు కూడా తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తుండటంతో ప్లేస్కూల్స్ సంఖ్య పెరుగుతుంది. దీంతో చాలామంది తమ నివాసాలను ప్లేస్కూల్స్‌గా మార్చేశారు. ప్రస్తుతం జీడిమెట్ల డివిజన్‌లో ఎటు చూసినా ప్లేస్కూల్లే కనిపిస్తున్నాయి. డివిజన్‌లోని కాలనీల్లో దాదాపు 20 వరకు ప్లేస్కూల్స్ ఉన్నా, వాటిలో కనీసం కొన్నింటికి కూడా అనుమతులు లేవు. పాఠశాలలకు పిల్లలు వెళ్లేలా అలవాటు చేయాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్లే స్కూల్లో వేస్తున్నారు. ఇదే అవకాశంగా ప్లే స్కూల్ యాజమాన్యం రకరకాల డిజిటల్ పేర్లను పెట్టి ఆకర్షిస్తూ, వేలకు వేలు ఫీజులు దండుకుంటున్నారు.

ఈ ప్లేస్కూల్లో విద్యార్థులు ఆడుకోవడానికి కనీసం మైదానం ఉండటం లేదు. పిల్లలను నాలుగు గోడల మధ్య పరిమితం చేస్తున్నారు. ఆహ్లాదం కోసం కొన్ని ప్లేస్కూల్లో కనీసం ఆట వస్తువులు కూడా అందుబాటులో కనబడటం లేదు. దీంతో పిల్లలు ఒకరి ముఖాలు ఒకరు చూసుకోవడం తప్ప, చేసేదేమి లేదు.

నివాసాలనే ప్లే స్కూల్‌గా మారుస్తున్నారు

ప్లే స్కూల్స్‌కు ఉన్న డిమాండ్‌ను చూసి చాలా మంది నివాసాలనే ప్లే స్కూల్స్‌గా మార్చేస్తున్నారు. వాణిజ్య అవసరాల కోసం ఆ భవనాలను ఉపయోగిస్తున్నా, దానికి స్థానిక జీహెచ్ఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు పొందడంలేదు. బయట నుంచి పెద్ద బోర్డులు పెడుతున్నా లోపల చిన్న చిన్న ఇరుకు గదుల్లో స్కూల్స్ నడిపిస్తున్నారు.

అధికారుల నిఘా కరువు

ఎలాంటి అనుమతులు లేకున్నా విచ్చలవిడిగా ప్లే స్కూల్స్ వెలుస్తున్నాయి. వాటిపై విద్యా శాఖాధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో మూడేళ్ల వయస్సులో ఆటలాడే చిన్నారులకు ఇరుకు గదులే లోకం అయిపోతున్నాయి. ప్లే స్కూల్లో సరిపడే సిబ్బందిని నియమించడం, భద్రత ఏర్పాటు చేయడంలో నిర్వాహకులు విఫలం అవుతుండగా, అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇబ్బడి, ముబ్బడిగా స్కూల్స్ వెలుస్తున్నాయి.

భవిష్యత్ తరాలకు నాణ్యమైన విద్యనందించాలి

● బీజేపీ నాయకుడు పీసరి కృష్ణారెడ్డి

దుండిగల్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): పిల్లలకు ప్రాథమికస్థాయి నుంచే నాణ్యమైన విద్యనందిస్తే, వారు ఉన్నత స్థాయికి ఎదుగుతారని బీజేపీ నాయకుడు పీసరి కృష్ణారెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని ద ఇంగ్లీష్ ప్రాథమిక స్కూల్లో చదివిన వైనవి విద్యార్థిని నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించి, ఎంబీబీఎస్‌కు సెలెక్ట్ అయ్యింది. శనివారం స్కూల్ కరస్పాండెంట్ కుమ్మరి శ్రీశైలంతో కలిసి వైనవి కృష్ణారెడ్డి కలవడంతో ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ మౌనిక, ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వైనవి సన్మానించిన పీసరి కృష్ణారెడ్డి

ఆశవర్కర్లు ఆదర్శంగా పనిచేయాలి

గచ్చిబౌలి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆశవర్కర్లు ఆదర్శంగా పనిచేసినప్పుడే వారికి మంచి గుర్తింపు వస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు విధి నిర్వహణలో వారు చేసే ప్రతి పని డైరీలో పొందుపరచాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు గర్భం దాల్చిననాటి నుంచి డెలివరీ అయ్యే వరకు వారికి ఇచ్చే వ్యాక్సినేషన్లు పొందు పరచాలన్నారు. ఆశావర్కర్లకు విధి నిర్వహణలో ఉపయోగించే వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి మెడికల్ ఆఫీసర్ అన్నపూర్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్వామి, సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఆర్‌యూబీ వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్


అల్లాపూర్‌లోని రాజీవ్‌గాంధీనగర్ ఆర్‌యూబీ వద్ద నిలిచిన వాహనాలు

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, సఫ్దర్ నగర్, యూసుఫ్‌నగర్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఏకైక మార్గం పండిత నెహ్రూ నగర్‌లోని రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ). ఈ బ్రిడ్జికి ఇరువైపులా బస్తీలు విస్తరించడంతో వాహనాల రాకపోకల సంఖ్య పలు రెట్లు ఎక్కువ అయ్యాయి. దశాబ్ద కాలం క్రితం పదడుగుల వెడల్పుతో నిర్మించిన ఈ అండర్‌పాస్‌లో రైల్వే ట్రాక్‌కు ఒకవైపు నుంచి మరోవైపునకు వెళ్లాలంటే ఆఫీసు సమయాల్లో ట్రాఫిక్‌జాం అవుతోంది. మధ్యభాగంలో ఉన్న పెద్ద మ్యాన్‌హోల్‌లో మట్టి పేరుకుపోయి, నెలలో రెండు, మూడు సార్లు నీళ్లు మల్లుకుంటున్నాయి. ఈ సమయాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గాయత్రినగర్- యూసుఫ్‌నగర్ మధ్య మరో అండర్ పాస్ నిర్మించనున్నట్లు ప్రతిపాదనలు, ప్రజాప్రతినిధుల హామీలు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చడంలేదు. ఇప్పుడు ఆయా బస్తీల వారికి డివిజన్‌లోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ఈ అండర్‌పాస్ ఒక్కటే గతి.

ఈ ప్రాంతం నుంచి హైటెక్‌సిటీకి చాలా మంది ప్రైవేట్ ఉద్యగులు, ఖైతలాపూర్ వైపు నుంచి నుంచి బోరబండకు వాహనదారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ ఒక్క అండర్‌పాస్‌లో నిత్యం ట్రాఫిక్‌జాం అవుతుండటంతో సమయానికి ఆఫీసులకు వెళ్లలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని లేదా ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరుతున్నారు.

సెయింట్ జేవియర్స్ పీజీ కళాశాలలో ఓరియంటేషన్ డే


కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవి తదితరులు

రాయదుర్గం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గోపన్‌పల్లి సెయింట్ జేవియర్స్ పీజీ కళాశాలలో శనివారం ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియెంటేషన్ డే కళాశాల కార్యదర్శి సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధత, సమయపాలన, పరిస్థితులను అవగాహన చేసుకుని అందుకు అనుగుణంగా తమను మలుచుకుంటే విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరతారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ డి.శ్రీలత, కె.శ్వేత, భారతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం


అదృశ్యమైన ఖరోశిల్లీ

జీడిమెట్ల,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి బయటకు వెళ్లిన వృద్ధురాలు అదృశ్యమైంది. చింతల్ భగత్‌సింగ్‌నగర్ ప్రాంతంలోని మారుతీనగర్‌లో నివాసముంటున్న ఖరోశిల్లీ(70) శనివారం ఉదయం 10 గంటల సమయంలో బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అన్నిచోట్ల వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం


గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం

గాజులరామారం, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని సాగర్ హోటల్ పక్కన సుమారు 40 నుంచి 45 వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. దీంతో స్థానికులు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి చేరుకొన్న పోలీసులు, మృతుని వివరాలు కోసం ఆరా తీస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.


సమావేశంలో పాల్గొన్న మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

నవంబర్‌లో మాస్టర్ అథ్లెటిక్ రంగారెడ్డి జిల్లా క్రీడాకారుల ఎంపిక

చందానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మాస్టర్ అథ్లెటిక్ రంగారెడ్డి జిల్లా క్రీడాకారుల ఎంపిక నవంబర్ 24వ తేదీన పీజేఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ తెలిపారు. మాస్టర్స్ అసోసియేషన్ సమావేశం శనివారం చందానగర్‌లో నిర్వహించారు. జిల్లా అథ్లెట్స్‌తో కొండ విజయ్ మాట్లాడుతూ జనవరిలో నిర్వహించే పోటీల్లో జిల్లా నుంచి పాల్గొనే మాస్టర్స్ పతకాలు తీసుకురావాలని తెలిపారు. సెలక్షన్స్ అనంతరం ప్రత్యేక శిక్షణ అందజేస్తామని కొండ విజయ్, నూనె సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో భగవద్గీత తరగతులు

బాలానగర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): ధర్మశాస్త్ర సేవా సమితి భాగ్యనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత భగవద్గీత తరగతులను నిర్వహిస్తున్నట్లు సేవాసమితి ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అంబికాకాలనీ, హనుమాన్ టెంపుల్ వద్ద ఈ తరగతులు ఉంటాయని వారు తెలియజేశారు.

వివరాల కోసం 9542853999, 9059663440 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని వారు సూచించారు.

ఇంజనీరింగ్ కంపెనీలో కార్మికుడు మృతి


మృతుడు మణుగిరి

జీడిమెట్ల,అక్టోబరు19(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆజాద్ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో విధి నిర్వాహణలో ఉన్న కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన మణుగిరి(36) జీడిమెట్ల పారిశ్రామికవాడలోని ఆజాద్ ఇంజనీరింగ్ యూనిట్-4లో కార్మికునిగా పనిచేస్తున్నాడు. 18న రాత్రి డ్యూటీకి వెళ్లాడు. 19వ తేదీ ఉదయం 6 గంటల సమయంలో ఊపిరాడక కిందపడిపోయాడు. దీంతో తోటి కార్మికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్‌లు నిర్ధారించారు. గుండెపోటుతోనే మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు కేసునమోదు చేసుకుని జీడిమెట్ల పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీకి తరలించారు. దర్యాప్తు చేస్తున్నారు.

కూకట్‌పల్లి ఆర్టీసీ దసరా ఆదాయం రూ.16 లక్షలు


కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో ఉద్యోగులకు చిరుకానుకలు అందజేస్తున్న డిపో డీఎం హరి, అసిస్టెంట్ మేనేజర్

ఫతేనగర్, అక్టోబరు 19(ఆంధ్రజ్యోతి): దసరా సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ కూకట్‌పల్లి డిపో ఉద్యోగులకు ఇచ్చిన టార్గెట్‌ను వారు అధిగమించారు. డిపోకు రూ.14.13 లక్షల టార్గెట్‌ను ఇవ్వగా రూ.16.10 లక్షలు సాధించారు. దీనిపై డిపో డీఎం డి.హరి హర్షం వ్యక్తంచేశారు. డిపోకు వచ్చిన రూ.1.37 లక్షల లాభాన్ని డిపో ఉద్యోగులందరికీ చిరుకానుకగా పంచారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, డిపోట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సావిత్రి డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.


ప్రదర్శనలో వస్త్ర ఉత్పత్తులను పరిశీలిస్తున్న పద్మావతి బెల్లంకొండ

'కళింగ'లో సిండ్రెల్లా డిజైనర్ వస్త్ర ప్రదర్శన ప్రారంభం

బంజారాహిల్స్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతిలో సిల్క్, హ్యాండ్లూమ్ వస్త్ర ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని ప్రముఖ సినీ నిర్మాత బెల్లంకొండ సురేష్ సతీమణి పద్మావతి బెల్లంకొండ అన్నారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లోని కళింగ కల్చరల్ హాల్‌లో ఏర్పాటైన సిండ్రెల్లా డిజైనర్ వస్త్ర ప్రదర్శనను శనివారం ఆమె బెల్లంకొండ సురేశ్ సోదరి నాగలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, సిల్క్, హ్యాండ్ లూమ్ వస్త్ర ఉత్పత్తులకు నేటికీ వన్నె తగ్గలేదన్నారు. నేటితరం యువతలో కూడా హ్యాండ్లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, ఇక్కడి ప్రదర్శనలో కొలువుదీరిన విభిన్న రకాల ఉత్పత్తులు ఎంతో ఆకట్టుకుంటున్నాయని అన్నారు.

నిర్వాహకురాలు జ్యోతి చలసాని మాట్లాడుతూ ప్రదర్శనలో చేనేతకారులు సిల్క్ అండ్ హ్యాండ్లూమ్, భాగల్‌పూర్, పటోలా, గద్వాల్‌తో పాటు ఫ్యాన్సీ చీరలు, డ్రెస్ మెటీరియల్స్, డిజైనర్ దుస్తులు, జ్యువెలరీ, హోమ్ డెకార్ వంటి 50 వేల రకాల ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని తెలిపారు. ఈనెల 23వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని తెలిపారు.

ఆశ వర్కర్లు ఆదర్శంగా పనిచేయాలి

గచ్చిబౌలి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆశ వర్కర్లు ఆదర్శంగా పనిచేసినప్పుడే వారికి మంచి గుర్తింపు వస్తుందని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా వర్కర్లు విధి నిర్వహణలో వారు చేసే ప్రతి పని డైరీలో పొందుపరచాలని ఆయన పేర్కొన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి డెలవరీ అయ్యే వరకు వారికి ఇచ్చే వ్యాక్సినేషన్‌న్లు పొందు పరచాలన్నారు. ఆశావర్కర్లకు విధి నిర్వహణలో ఉపయోగించే వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి మెడికల్ ఆఫీసర్ అన్నపూర్ణ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్వామి, సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మియాపూర్ మెట్రోస్టేషన్ వద్ద కారులో మంటలు

● తప్పించుకున్న కారు యజమాని

మియాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ మెట్రోస్టేషన్ వద్ద జాతీయ రహదారిపై ఓ కారులో దట్టమైన పొగలు రావడంతో అప్రమత్తమైన కారు యజమాని బయటకు దూకడంతో పెను ప్రమాదం తప్పింది. ఒక్కసారిగా మంటలు వ్యాపించి కారు దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరుకుని మంటలను అదుపుచేశారు. అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. పటాన్‌చెరుకు చెందిన అరుణ్ తన కారులో కూకట్‌పల్లి వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కారులో మంటలు వ్యాపించడానికి కారణాలపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రవి తదితరులు

సెయింట్ జేవియర్స్ పీజీ కళాశాలలో ఓరియంటేషన్ డే

రాయదుర్గం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): గోపన్‌పల్లి సెయింట్ జేవియర్స్ పీజీ కళాశాలలో శనివారం ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ డే కళాశాల కార్యదర్శి సుధీర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.రవి ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధత, సమయపాలన, పరిస్థితులను అవగాహన చేసుకుని అందుకు అనుగుణంగా తమను మలుచుకుంటే విద్యార్థులు ఉన్నతస్థాయికి చేరతారని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ డి శ్రీలత, కె.శ్వేత, భారతి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


రాందేవ్‌రావు ఆస్పత్రిలో విద్యార్థినులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

విద్యార్థినులకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్లు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): సర్వైకల్ క్యాన్సర్‌కు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాందేవ్‌రావు హాస్పిటల్ హానరరీ కార్యదర్శులు జె.మీరారావు, అపర్ణరావు అన్నారు. కూకట్‌పల్లి రాందేవ్‌రావు ఆస్పత్రిలో శనివారం జగద్గిరిగుట్ట రిక్షాపుల్లర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థినులకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్లు వేశారు. ఈ కార్యక్రమానికి వారు హాజరై సమాజంలో క్యాన్సర్ మహమ్మారిని పారదోలేందుకు స్వచ్ఛంద సంస్థలు తమవంతు సహకారం అందిస్తూ ముందుకు సాగాలన్నారు. నేషన్స్ బెనిఫిట్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆస్పత్రి సీఈవో డా.యోబు తెలిపారు.

సర్వైకల్ క్యాన్సర్ బారినపడకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ వాక్సిన్లు వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నేషనన్స్ బెనిఫిట్స్ హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ పత్తికొండ విజయశ్రీ, డా.కె.ఛాయాదేవి, డా.భవాని దివ్య, లక్ష్మీ కమలాకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


సూర్యనమస్కారాల గురించి వివరిస్తున్న శ్రీనివాస్

నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ నిత్యజీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవాలని మానవతా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు కూకట్‌పల్లి జేఎన్‌టీయూగ్రౌండ్‌లో విశ్వమానవతా సంస్థ ఆధ్వర్యంలో శనివారం యోగా, సూర్యనమస్కారాల గురించి శిక్షణ ఇచ్చారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం ఏదైనా సరే ఆరోగ్యంగా ఉండేందుకు రోజూ యోగా చేయాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరంలో రక్తం ఇచ్చిన వారిని అభినందించారు. రక్తదానం చేస్తే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడొచ్చన్నారు.

బాలానగర్‌లో ఉచితంగా భగవద్గీత తరగతులు

బాలానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ధర్మశాస్త్ర సేవా సమితి భాగ్యనగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత భగవద్గీత తరగతులను నిర్వహిస్తున్నట్లు సేవాసమితి ప్రతినిధులు ఒకప్రకటనలో తెలిపారు. ప్రతీ ఆదివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు అంబికాకాలనీ, హనుమాన్ టెంపుల్ వద్ద ఈ తరగతులు ఉంటాయని వారు తెలియజేశారు. వివరాల కోసం 9542853999, 9059663440 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చునని వారు సూచించారు.

స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు గ్రహణం

● ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని ఖాజాగూడ ఇండోర్ స్టేడియం

రాయదుర్గం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఖాజాగూడలో జీహెచ్ఎంసీ కోట్ల రూపాయాల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన స్టేడియం నేడు నిరుపయోగంగా మారింది. ఇండోర్ స్టేడియం పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా క్రీడాకారుల కల కలగానే మిగిలి పోయింది. ఐదు సంవత్సరాల క్రితం స్టేడియం పనులు పూర్తి కావడంతో అప్పట్లో జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ విభాగం అధికారులు సమ్మర్ క్యాంప్‌ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. కొత్త ఫర్నిచర్‌తో పాటు క్రీడాకారులకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేశారు. అంతలోనే ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడంతో స్టేడియం ప్రారంభించకుండా వదిలేశారు.

స్టేడియంలో సౌకర్యాలు

10.3 మీటర్ల ఎత్తు, 24 మీటర్ల వెడల్పు, 34 మీటర్ల పొడవు కొలతలతో ఇండోర్ స్టేడియం నిర్మించారు. ఇందులో 4 షెటిల్ కోర్టులు, జిమ్, మీడియా రూమ్, కంట్రోలర్ గది, కోచ్ గదులను నిర్మించారు. రూ.3.80 కోట్ల వ్యయంతో ఇండోర్ స్టేడియం పనులను పూర్తి చేశారు. ఇండోర్ స్టేడియం పనులు పూర్తయ్యాక మిగతా స్థలంలో స్విమ్మింగ్ పూల్, క్రికెట్ స్టేడియాలను నిర్మించే యోచనలో ఉన్నట్లు అప్పట్లో అధికారులు తెలిపారు. మిగత పనులకు టెండర్లు పిలవక పోవడంతో పనులు నిలిచి పోయాయి. 2018లో అప్పటి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అధికారులను సమన్వయం చేసి త్వరగా పనులు జరిగేలా చర్యలు తీసుకోవడంతో స్పందించిన అధికారులు మిగతా పనులను పూర్తి చేయటానికి మరో రూ.90 లక్షలు నిధులను విడుదల చేశారు.

● జీహెచ్ఎంసీ రోడ్ల విభాగం అధికారులు స్టేడియం స్థలం రోడ్డు విస్తరణలోకి వస్తుందంటు నిర్మించిన ప్రహరీ, గ్రిల్, సీసీ రోడ్డు, లాన్‌స్కేపింగ్‌లను తొలగించారు. దీంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. ఐదు సంవత్సరాలుగా ఖాజాగూడ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఫర్నిచర్ ఉపయోగించక పోవడంతో పనికి రాకుండా పోయింది. ఎంతో కర్చుతో నిర్మించిన షటిల్ కోర్టులు పనికి రాకుండా పోయాయి. అధికారులు ఇప్పటికైనా స్టేడియం అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు, క్రీడాకారులకు కోరుతున్నారు.


ఖాజాగూడలో జీహెచ్ఎంసీ నిర్మించిన ఇండోర్ స్టేడియం

హోమియోపతి కేంద్రం మూసివేతలో డీఎంహెచ్ఓ పాత్ర

గచ్చిబౌలి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ హోమియో ఆస్పత్రి మూసివేత అని కథనం ఈ నెల 16న ఆంధ్రజ్యోతిలో ప్రచురితం కావడంతో జిల్లా వైద్యాధికారి స్పందించారు. శేరిలింగంపల్లి ప్రభుత్వ హోమియో ఆస్పత్రి మూసివేత విషయంలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు సైతం విషయంపై ఆరా తీశారు. ఆస్పత్రి మూసివేతలో డీఎంహెచ్ఓ ముఖ్యపాత్ర ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ హోమియో వైద్యులను ఆలోపతి వైద్యానికి వాడుకోవడం ఏమిటని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై రాష్ట్ర ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి డీఎంహెచ్ఓపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తామని నాయకులు తెలిపారు. కేంద్రం మూసివేత విషయాన్ని డీఎంహెచ్ఓ దృష్టికి తీసుకువెళ్లగా అది తనకు సంబంధం లేదని, దానికి ప్రత్యేక వింగ్ ఉంటుందని తెలిపారు. ఆంధ్రజ్యోతిలో కథనం రావడంతో తిరిగి సిబ్బందిని రప్పించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. డీఎంహెచ్ఓ ప్రస్తుతం హోమియోపతి వైద్యులను ఇతర ప్రాంతాలకు ఆలోపతి వైద్యులుగా పంపిన వారిని తిరిగి రప్పించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. కాగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హోమియోపతి కాంపౌడర్, అటెండర్, ఫార్మాసిస్ట్‌ను కూడా తిరిగి పనిచేయాలని సూచించినట్లు సమాచారం.

కేంద్రానికి సంబంధించిన ఫర్నిచర్ కనిపించకుండా పోయింది. ఔషదాలు మాత్రం ఓ గదిలో భద్రపరిచిన విషయం తెలిసిందే. లింగంపల్లి ప్రాంత ప్రజలకు త్వరలోనే హోమియోపతి వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.


అల్లాపూర్‌లోని రాజీవ్‌గాంధీనగర్ ఆర్‌యూబీ వద్ద నిలిచిన వాహనాలు

ఆర్‌యూబీ వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్

అల్లాపూర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని రాజీవ్‌గాంధీనగర్, సఫ్దర్ నగర్, యూసూఫ్‌నగర్ ప్రాంతాలకు వెళ్లేందుకు ఏకైక మార్గం పండిత నెహ్రూ నగర్‌లోని రైల్వే అండర్ బ్రిడ్జి(ఆర్‌యూబీ). ఈ బ్రిడ్జికి ఇరువైపులా బస్తీలు విస్తరించడంతో వాహనాల రాకపోకల సంఖ్య పలు రెట్లు ఎక్కువ అయ్యాయి. దశాబ్దకాలం క్రితం పదడుగుల వెడల్పుతో నిర్మించిన ఈ అండర్‌పాస్‌లో రైల్వే ట్రాక్‌కు ఒకవైపు నుంచి మరోవైపునకు వెళ్లాలంటే ఆఫీసు సమయాల్లో ట్రాఫిక్‌జాం అవుతోంది. మధ్యభాగంలో ఉన్న పెద్ద మ్యాన్‌హోల్‌లో మట్టి పేరుకుపోయి, నెలలో రెండు, మూడు సార్లు నీళ్లు మల్లుకుంటున్నాయి. ఈ సమయాల్లో వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో స్థానికులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. గాయత్రినగర్- యూసూఫ్‌నగర్ మధ్య మరో అండర్ పాస్ నిర్మించనున్నట్టు ప్రతిపాదనలు, ప్రజాప్రతినిధుల హామీలు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చడంలేదు. ఇప్పుడు ఆయా బస్తీల వారికి డివిజన్‌లోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లాలంటే ఈ అండర్‌పాస్ ఒక్కటే గతి.

ఈ ప్రాంతం నుంచి హైటెక్‌సిటీకి చాలా మంది ప్రైవేట్ ఉద్యగులు, ఖైతలాపూర్ వైపు నుంచి నుంచి బోరబండకు వాహనదారులు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. దీంతో ఈ ఒక్క అండర్‌పాస్‌లో నిత్యం ట్రాఫిక్‌జాం అవుతుండటంతో సమయానికి ఆఫీసులకు వెళ్లలేకపోతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఈ అంశంపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని లేదా ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని కోరుతున్నారు.

సీఐని కలిసిన సీనియర్ నేత

బాలానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహ్మరాజును బాలానగర్ సీనియర్ నాయకులు నోముల సుదీప్ పటేల్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. సీఐకి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.


సమావేశంలో పాల్గొన్న మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

నవంబరులో మాస్టర్స్ అథ్లెటిక్ రంగారెడ్డి క్రీడాకారుల ఎంపిక

చందానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మాస్టర్ అథ్లెటిక్ రంగారెడ్డి జిల్లా క్రీడాకారుల ఎంపిక నవంబరు 24వ తేదీన పీజేఆర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు మాస్టర్స్ అథ్లెట్స్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొండా విజయ్‌కుమార్ తెలిపారు. మాస్టర్స్ అసోసియేషన్ సమావేశం శనివారం చందానగర్‌లో నిర్వహించారు. జిల్లా అథ్లెట్స్‌తో కొండ విజయ్ మాట్లాడుతూ జనవరిలో నిర్వహించే పోటీల్లో జిల్లా నుంచి పాల్గొనే మాస్టర్స్ పతకాలు తీసుకురావాలని తెలిపారు. సెలక్షన్స్ అనంతరం ప్రత్యేక శిక్షణ అందజేస్తామని కొండ విజయ్, నూనె సురేందర్ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ట్రెజరర్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.


అనిల్‌కుమార్‌ను సన్మానిస్తున్న గుర్తింపుపొందిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు

టీఆర్ఎస్ఎంఏ జనరల్ సెక్రటరీగా అనిల్‌కుమార్

చందానగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా చందానగర్ హుడా కాలనీకి చెందిన విద్యావాణి హైస్కూల్ కరస్పాండెంట్ కె.అనిల్‌కుమార్ ఎన్నికయ్యారు. శనివారం అసోసియేషన్ సభ్యుల సమావేశం విద్యావాణి హైస్కూల్‌లో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సభ్యులు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించి వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని తీర్మానించారు. అనంతరం అనిల్‌కుమార్‌ను రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేందుకు అందరిని కలుపుకుని వెళ్తానని తెలిపారు. పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి అందరి సహకారంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, శేరిలింగంపల్లి మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ మండల సెక్రటరీ శ్రీనివాస్, శంకర్, కోశాధికారి రెహమాన్, సలహాదారులు భీష్మచారితో పాటు పలువురు ఉన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

హైదర్‌నగర్, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని కమలమ్మ కాలనీలో రూ.16 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ శనివారం పరిశీలించి మాట్లాడారు. నాణ్యత ప్రమాణాలతో పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కాలనీలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.


కమలమ్మకాలనీలో సీసీ రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

కనులపండువగా విశిష్ట నృత్యార్పణం

రాయదుర్గం, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రవాస నర్తకి విశిష్ట డింగరి సమర్పించిన భరతనాట్యం నృత్యార్పణం నేత్రపర్వంగా సాగింది. శనివారం గచ్చిబౌలిలోని శాంతిసరోవర్ గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో అమెరికా నుంచి వచ్చిన హైదరాబాద్‌కు చెందిన విశిష్ట డింగరి భరతనాట్య సోలో ప్రదర్శన నిర్వహించింది. ఈ కార్యక్రమానికి త్రిదండి చిన జీయర్‌స్వామి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నృత్యప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికాలో ఉద్యోగం చేస్తూ సంప్రదాయాన్ని మరచిపోకుండా భారతీయ నాట్యజ్ఞాన సంపదను పరిరక్షిస్తూ ప్రత్యేక నాట్య సేవ చేయడం గొప్ప స్ఫూర్తిదాయకమన్నారు.

ముంబైకి చెందిన ప్రముఖ నాట్య గురువు డాక్టర్ జయశ్రీ రాజగోపాలన్ శిష్యురాలు విశిష్ట సంప్రదాయ నృత్యాంజలితో తన ప్రదర్శన ప్రారంభించింది. ప్రధాన వర్ణం అంశంలో కరహప్రియ రాగంలో తెన్మాడ నరసింహాచారి రూపొందించిన రామాయణ ఘట్టాలను ప్రదర్శించిన తీరు నాట్యంలో తనకున్న ప్రత్యేక ఆశక్తి చూపరులను విశేషంగా ఆకట్టుకుంది.


నాట్యం చేస్తున్న విశిష్ట డింగరి


ప్రదర్శనను తిలకిస్తున్న చిన జీయర్‌స్వామి

హేమావతి రాగంలో లీలాగోపాలన్ సర్పపరిచిన జతి స్వరం, పురందరదాసు, కీర్తన దేవరనామ, చివరిగా అమృత వర్షిణి రాగం సందడిగా సాగింది. నట్టువాంగం నాట్య గురు జయశ్రీ రాజగోపాలన్, వైష్ణవి ఆనంద్, ఐశ్వరయియ్య హరీష్ గాత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మృదంగం ఆదిత్య రాజగోపాలన్, వయోలిన్ అనంతరామన్, వేణువుతో కుమార్‌కృష్ణన్ వాద్య సహకారం అందించి రక్తికట్టించారు.

5 నెలల వేతనం వెంటనే ఇప్పించాలి

ఎమ్మెల్సీ ప్రొ. కోదండరామ్‌కు వినతి

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 19 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ జిల్లా పరిధిలో పనిచేస్తున్న బస్తీ దవాఖనా సపోర్టింగ్ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్(బస్తీ దవఖానా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్)ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు సుమన్, జనరల్ సెక్రెటరీ అంజద్ అలీఖాన్ ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాకు చెందిన సుమారు 130 మంది సిబ్బంది కోదండరామ్‌ను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఏజెన్సీల ద్వారా తమకు ఇస్తున్న వేతనాలు గత 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. దీపావళి బోనస్ ఇచ్చేలా సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించాలని వారు కోదండరామ్‌కు వినతిపత్రం అందజేసి విన్నవించారు. అసోసియేషన్ కన్వీనర్ మెతుకు ఉప్పలయ్య, సపోర్టింగ్ స్టాఫ్ శాంతమ్మ, స్వప్న, విజయ్, పద్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్‌కు వినతి పత్రం అందజేస్తున్న బస్తీదవాఖనా సపోర్టింగ్ సిబ్బంది, అసోసియేషన్ సభ్యులు